క్లుప్తంగా

కష్టపడి పనిచేద్దాం



జగన్‌ను సత్కరిస్తున్న కృష్ణ చైతన్య

పోలాకి (నరసన్నపేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేద్దామని డోల జగన్, ధర్మాన కృష్ణ చైతన్యలు అన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ డోల జగన్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అధిష్టానవర్గం నియమించిన సందర్భంగా కృష్ణ చైతన్య శుక్రవారం డోల గ్రామానికి వెళ్లి జగన్‌కు పార్టీ కండువాతో సత్కరించారు. కార్యక్రమంలో పోలాకి మండల పరిషత్ ప్రత్యేక సలహాదారు బైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కణిత కృష్ణారావు, జేసీఎస్ కన్వీనర్ సత్తిబాబు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

సారవకోట: సవరబెజ్జి గ్రామానికి చెందిన పారశింగి సాయితేజ ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబ సభ్యులను పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం పరామర్శించారు. ఆయనతో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, సర్పంచ్ బాదాన కృష్ణారావు, యాళ్ల శ్యామసుందరరావు ఉన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

పొందూరు: తోలాపి గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణానికి చెందిన పప్పల నాగేశ్వరరావు, అన్నపూర్ణ దంపతుల సహకారంతో శుక్రవారం నిరుపేదలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏడు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 150 మంది నిరుపేదలకు దుప్పట్లు, బొంతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోయన నర్సింహమూర్తి, సత్యసాయి సేవకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం

హిరమండలం: ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రతినిధులు జి.రమేష్, మజ్జి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా ఎ.సింహాచలం, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాలరావు, కార్యదర్శులుగా మురళీధరన్, అల్లాడ సురేష్, ఉపాధ్యక్షులుగా కేఆర్ఎస్ఎన్ శాస్త్రి, మహిళా అధ్యక్షురాలిగా ఉషారాణి, కార్యదర్శిగా మక్క గంగేశ్వర్, జిల్లా కౌన్సిలర్ సభ్యులుగా చక్రధర్, రమేష్, ఎస్వీ జ్యోతి, చిట్టయ్య, షణ్ముఖరావు, మాధవరావు, అనీల్, ప్రతాప్ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని నూతన కార్యవర్గ ప్రతినిధులు తెలిపారు.

కార్యదర్శులకు అంగన్‌వాడీల బాధ్యత

మెళియాపుట్టి: అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉన్న కారణంగా.. మండలంలోని అన్ని కేంద్రాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యదర్శులు బాధ్యతలు తీసుకోవాలని పాతపట్నం సీడీపీవో విమలారాణి అన్నారు. ఈ మేరకు మండలపరిత్ కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాలు అందించే దిశగా బాధ్యత తీసుకోవాలన్నారు. సిబ్బంది సమ్మెలో ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా పనిచేసే విధంగా చూడాలని, పోషకాహార పంపిణీలో అంతరాయం ఏర్పడ కూడదన్నారు. మండల పరిపాలన అధికారి తిరుపతి పట్నాయక్, ఎంఈవోలు దేవేంద్రరావు, పద్మనాభరావు ఉన్నారు.

నేడు బూర్జ మండలంలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: బూర్జ మండలంలోని డొంకలపర్త గ్రామంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం పర్యటించనున్నారు. ఈ విషయాన్ని ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం మూపు గంటలకు డొంకపర్తలోని రైతు భరోసా కేంద్రాన్ని స్పీకర్ ప్రారంభిస్తారు.

సక్రమంగా భవిత కేంద్రం నిర్వహణ

సరుబుజ్జిలి: భవిత కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సమగ్రశిక్షా జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. దివ్యాంగు పిల్లలకు చేసే ఫిజియోథెరఫీ, హోమ్‌బేస్డు ఎడ్యుకేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఐఈఆర్టీ ఉపాధ్యాయులు ఢిల్లేశ్వరరావు, అలేఖ్య, ఆయా రాజేశ్వరి ఉన్నారు.

శతక పద్యార్చన పోస్టర్ల ఆవిష్కరణ

జలుమూరు: శతక పద్యార్చనతో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించగలమని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇప్పిలి వేణుగోపాలరావు, తానా సభ్యులు పల్లి తేజలక్ష్మి అన్నారు. తానా ఆధ్వర్యంలో ఈ నెల 18న ప్రపంచ స్థాయిలో అమ్మా, నాన్న, గురువు శతక పద్యార్చన జరగనున్న నేపథ్యంలో అందులో భాగంగా సామూహిక పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచస్థాయిలో సుమారు పది లక్షల మంది విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో వంద తెలుగు సంఘాల సమన్వయంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

సైన్స్‌తో ఉజ్వల భవిషత్

- ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు



నరసన్నపేట: విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈవోలు, న్యాయ నిర్ణేతలు



జలుమూరు: విజేతలతో ఎంపీపీ గోపి తదితరులు



పాతపట్నం: ఆదర్శ పాఠశాల విద్యార్థుల యూనిట్ ప్రదర్శన



హిరమండలం: ప్రాజెక్టులనును ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నరసన్నపేట: సైన్స్‌తో ఉజ్వల భవిష్యత్ సాధ్యమని వక్తలు అన్నారు. పలు పాఠశాలల్లో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నరసన్నపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈవోలు యూ.శాంతారావు, పెడాడ దాలినాయుడులు మాట్లాడుతూ.. సైన్స్ ఎగ్జిబిషన్ల ద్వారా విద్యార్థుల్లో మేధా శక్తిని గుర్తించవచ్చునన్నారు. దీంట్లో 13 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొనగా 37 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వ్యక్తిగత, గ్రూపుల వారీగా మండల స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేశామని తెలిపారు. వ్యక్తిగత విభాగంలో గుండువల్లిపేటలో మహాత్మా జ్యోతీరావు పూలే స్కూల్‌కు చెందిన బి.జయరాం, గ్రూపు విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.హాసినీ బృందం జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎగ్జిబిషన్‌లో న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎ.అప్పన్న, ఎస్.కృష్ణవేణి వ్యవహరించగా కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరావు పాల్గొన్నారు.

- జలుమూరు: జలుమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఎంపీపీ వాన గోపి పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై అవగాహన ఉండాలన్నారు. దీని కోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలన్నారు. మండలస్థాయిలో వ్యక్తిగతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రూప్ విభాగంలో శ్రీముఖలింగం ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులకు సంబంధించి యలమంచిలి ఉన్నత పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. వీరు ఈనెల 20న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో బి.మాధవరావు తెలిపారు. ఎంఈవో గుంట లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డి.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

- హిరమండలం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ప్రకటించింది. అందులో భాగంగా మండలస్థాయిలో శుక్రవారం నిర్వహించారు. వ్యక్తిగత, గ్రూపు, టీచర్ల విభాగంలోఈ ప్రదర్శనలు సాగాయి. ఈ ప్రదర్శనలను ఎంఈవోలు కె. రాంబాబు,టీ.షణ్ముఖరావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు తిలకించారు వీరికి విద్యార్థులు ప్రాజెక్టుల ప్రాధాన్యతను వివరించారు. మండలస్థాయిలో బగీరధిపురం జిల్లా పరిషత్ ఉన్నపాఠశాల విద్యార్థులు సోలర్ ఇవేష ప్రాజెక్టు ప్రథమస్థానంలో నిలవగా హిరమండలం ఉన్నత పాఠశాల ఆటోమెటిక్ రైల్‌గేట్ ప్రాజెక్టు ద్వితీయ స్థానం, కేజీబీవీ విద్యార్థినుల చంద్రయాన్–3 ప్రాజెక్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు ఎంఈవోలు తెలిపారు. స్థానిక హెచ్‌ఎం టి.కేశవరావు ఉన్నారు.

- పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను జిల్లా సైన్స్ అధికారి నల్ల కుమారస్వామి, ఎంఈవోలు బి.శ్రీధర్, సీహెచ్ తిరుమలరావులు తిలకించారు. 30 ప్రాజెక్టులను ప్రదర్శించారు. గ్రూప్ విభాగంలో పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, వ్యక్తిగత ప్రదర్శన విభాగంలో బి.ఆర్.గురుకుల పాఠశాల (బ్రిడ్జి స్కూల్), ఉపాధ్యాయుల విభాగంలో పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.టి.రామారావు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికైయ్యారని ఎంఈవోలు తెలిపారు.

స్పీకర్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు



స్పీకర్ సీతారాంకు జ్ఞాపిక అందజేస్తున్న రమణమ్మ

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన పొందూరుకు చెందిన కూన రమణమ్మ స్పీకర్ తమ్మినేని సీతారాంను తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రమణమ్మ అన్నారు. మహిళలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి అన్నివేళలా పనిచేస్తానని చెప్పారు.

ఉత్తమ బోధనతో సత్ఫలితాలు



విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

జలుమూరు: ఉపాధ్యాయులు నిరంతర పరిశోధనలతో విద్యార్థులకు మంచి బోధన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలరని సమగ్ర శిక్షా అకడమిక్ అధికారి గుంట లక్ష్మీనారాయణ అన్నారు. గొల్లపేట, టెక్కలిపాడు యూపీ పాఠశాలలను శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గొల్లపేట పాఠశాలలో లెర్నింగ్ ఇంప్రూమెంట్ పోగ్రామ్ నిర్వహణపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టెక్కలిపాడులో టీచింగ్ రైట్ లెవిల్ అమలపై ఆరా తీశారు. విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి జవాబులురాబట్టారు. నాడు– నేడు పథకం ద్వారా పాఠశాలకు చేకూరిన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం సక్రమంగా అమలు చేయాలన్నారు. హెచ్‌ఎం తర్ర లక్ష్మణరావు ఉన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ



సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- బురిడికంచరాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పొందూరు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బురిడికంచరాం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అన్నివర్గాల సంక్షేమానికి నిరంతం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, నాయకులు బాడాన సునీల్‌కుమార్, గంట్యాడ రమేష్, బొత్స రమణ, పీరు సాహెబ్, పిన్నింటి అప్పలనాయుడు, వాళ్ల రమణ ఉన్నారు.

పటేల్, శ్రీరాములుకు ఘనంగా నివాళులు



నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య తదితరులు

నరసన్నపేట: దేశం కోసం సర్దార్ వల్లబాయి పటేల్, రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఎంతగానో శ్రమించారని ఇటువంటి నాయకుల త్యాగాలు మననం చేసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నేటితరం పనిచేయాల్సి ఉందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. నరసన్నపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పటేల్, శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు, నాయకులు రాజాపు అప్పన్న, పి.తవిటినాయుడు, కణిత కృష్ణారావు, బొబ్బాది ఈశ్వరరావు, బుద్దల రాజశేఖర్, కనపల అరవింద్ ఉన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

ఆమదాలవలస రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు అన్నారు. అక్కులపేట, కొర్లకోట, వెదుళ్లవలస, తాళ్లవలస గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్నామన్నారు. జోనల్ యూత్ కో ఆర్డినేటర్లు పవన్, సాయికృష్ణ, సీహెచ్ అప్పారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, జయలక్ష్మి, శిరీష ఉన్నారు.

యువజన సంఘం ఔదార్యం



సాయాన్ని అందజేస్తున్న సంఘసభ్యులు

సరుబుజ్జిలి: ఆపదలో ఉన్న వ్యక్తికి యువజన సంఘం సభ్యులు అండగా నిలబడ్డారు. బూర్జ మండలం లక్కుపురం గ్రామానికి చెందిన యలమంచిలి వాసుదేవరావు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. అదే గ్రామానికి చెందిన శ్రీరామా యువజన సంఘం సభ్యులు రూ. 27,500లు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగ కమిటీల నియామకం

నరసన్నపేట నియోజకవర్గం నుంచి..

నరసన్నపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ అనుబంధ కమిటీలను అధిష్టానం నియమించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం జాబితా విడుదల చేసింది. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాలకు చెందిన పలువురికి జిల్లా కార్యవర్గంలో స్థానం దక్కింది.

- జిల్లా బీసీ సెల్: జనరల్ సెక్రటరీగా చింతాడ ఉమ, కార్యదర్శులుగా మొయ్యి లచ్చున్నాయుడు, పైడి విఠల్, సహాయ కార్యదర్శులుగా రావాడ శ్రీనివాస్,పెదిరెడ్ల రాము.
- క్రిస్టియన్ మైనారిటీ సెల్: ప్రధాన కార్యదర్శిగా పి.శ్యామల ప్రభాకరరావు, కార్యదర్శులుగా పాల బాలరాజు, గుజ్జల పెంటయ్య, సహాయ కార్యదర్శులుగా యోసాలి అనిత, బి.వెంకటేశ్వరరావు.
- మహిళా విభాగం: ఉపాధ్యక్షురాలుగా పుట్టా ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా గరుగుబల్లి వెంకట రమణమ్మ, కార్యదర్శులుగా సాధు సుజాతమ్మ, రాడ కాంతమ్మ, సహాయ కార్యదర్శిగా జెన్ని సత్యవతి.
- మైనారిటీ సెల్: ప్రధాన కార్యదర్శిగా షేక్ బాబ్జీ, కార్యదర్శులుగా ఆరిఫ్ ఖాన్,
సౌతాబాయి, సహాయ కార్యదర్శులుగా ఎండీ మదీనా, షేక్ యాకూబ్.
- పంచాయతీరాజ్ కమిటీ: అధ్యక్షుడుగా దోమ మన్మథరావు, ప్రధాన కార్యదర్శిగా కింతలి చలపతి, కార్యదర్శులుగా కొండాల బాబూరావు, మడ్డు రాము, సహాయ కార్యదర్శులుగా బీఎల్ శర్మ, కరుకోల ప్రసాదరావు.
- ప్రచార విభాగం: ప్రధాన కార్యదర్శిగా నిక్కు రాజశేఖర్, కార్యదర్శులుగా గుండ రాంబాబు, దుర్రు అచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా సురవరపు పాపినాయుడు, ఎం.శివకుమార్.
- రైతు విభాగం: ప్రధాన కార్యదర్శిగా బాడాన కృష్ణారావు, కార్యదర్శులుగా పోలాకి రమణయ్య, మొయ్యి మన్మథరావు, సహాయ కార్యదర్శులుగా కింజరాపు వాసుదేవరావు, ఇట్రాజు సూరిబాబు.
- ఎస్సీ సెల్: ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి లక్ష్మణరావు, కార్యదర్శులుగా ముచ్చ గణేష్, గొంటి లక్ష్మణరావు, సహాయ కార్యదర్శులుగా కోరుకొండ శంకరబాబు, బూరల్లి అశోక్‌కుమార్.
- ఎస్టీ సెల్: ప్రధాన కార్యదర్శిగా గొర్లె గోవిందరావు, కార్యదర్శులుగా జన్ను రామప్రసాద్, బంట్రోతు కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా బెల్లకోలు దండాసు, నాయుడు విజయ భాస్కరరావు.
- విద్యార్థి విభాగం: ప్రధాన కార్యదర్శిగా తంగుడు అరుణ్‌దీప్, కార్యదర్శులుగా పల్లె రవికుమార్, గురువిల్లి విద్యాధరరావు, సహాయ కార్యదర్శులుగా అల్లంశెట్టి రవికుమార్, వాడ వాసు.
- చేనేత విభాగం: ప్రధాన కార్యదర్శిగా ఉప్పు గణపతిరావు, కార్యదర్శులుగా గోరు శ్రీనివాసరావు, జె.కార్తీక్, సహాయ కార్యదర్శులుగా గుత్తు చిన్నారావు, కర్రి తవిటిరాజు.
- యువజన విభాగం: ప్రధాన కార్యదర్శిగా దండి జయప్రకాశ్, కార్యదర్శులుగా చింతు రాఘవ, పొన్నాడ విజయకుమార్,సహాయ కార్యదర్శులుగా నక్క హాటకేశ్వరరావు, చల్ల శ్రీనివాస సోంబాబు.

పాతపట్నం నియోజకవర్గం నుంచి..

ఎల్.ఎన్.పేట: జిల్లా బీసీసెల్ కమిటీ: జనరల్ కార్యదర్శిగా ఎర్ర జనార్దనరావు, కార్యదర్శులుగా జోగి శ్రీనివాసరావు, తమ్మిరెడ్డి వంశీ, సహాయ కార్యదర్శులుగా మాలతీ జయరాం, శివ్వాల త్రినాథ్.

- క్రిస్టియన్ మైనార్టీ: వైస్ ప్రెసిడెంట్‌గా బి.కృపవరం, జనరల్ కార్యదర్శిగా పి.డానియల్ రాజు, కార్యదర్శులుగా ఎస్.రాజు, చింతాడ ఆశీర్వాదం, సహాయ కార్యదర్శులుగా అరసాడ రామారావు, కె.మురళి.
- కల్చరల్ విభాగం: జనరల్ కార్యదర్శిగా చింతాడ అర్జునుడు, కార్యదర్శులుగా అల్తి సూర్యనారాయణ, చక్క బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పెద్దింటి మోహన్‌దాస్, రవ్వల ఉమాశంకర్‌లు
- మహిళా విభాగం: జనరల్ కార్యదర్శిగా కర్రి రజిని, కార్యదర్శులుగా బుక్క చిన్నమ్మడు, మూకళ్ల రాధిక, సహాయ కార్యదర్శులుగా పెద్దింటి రూపావతి, బలగ రజిని కుమారి.
- మైనార్టీ విభాగం: జనరల్ కార్యదర్శిగా షెక్ అబ్దుల్లా, కార్యదర్శులుగా ముస్తామథర్ సాహిబ్, షెక్ షరీఫ్, సహాయ కార్యదర్శులుగా షేక్ బుకారి, షెక్‌బాషా.
- పంచాయతీరాజ్ విభాగం: వైస్ ప్రెసిడెంట్‌గా గేదెల వెంకటమ్మ, జనరల్ కార్యదర్శిగా పెద్దింటి శ్రీను, కార్యదర్శులుగా బలగ గోవిందరావు, వమ్మరవిల్లి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పద్ద నేతాజీ, కొప్పురోతు హరకృష్ణ.
- పబ్లిసిటీ విభాగం: జనరల్ కార్యదర్శిగా పంకజకుమార్ దాస్, కార్యదర్శులుగా కొల్ల లక్ష్మునాయుడు, ఉుకలాపు విఘ్నేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా దువ్వారి ప్రభాకరరావు, బాలకృష్ణ పట్నాయక్.
- రైతు విభాగం: వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్.సంజీవరావు, జనరల్ కార్యదర్శిగా లుకలాపు శ్రీను, కార్యదర్శులుగా లోచర్ల రమణయ్య, బోర దశరథరావు, సహాయ కార్యదర్శులుగా పడాల శ్రీను, నడిమింటి గోవిందరావు.
- ఎస్సీ సెల్ కమిటీ: జనరల్ కార్యదర్శిగా జి.యోగీశ్వరావు, కార్యదర్శులుగా బొడ్డేపల్లి రామకృష్ణ, బి.మురళి, సహాయ కార్యదర్శులుగా బానాల దాలిరాజు, గుంట దాలిరాజులు
- ఎస్టీ సెల్ విభాగం: పెసిడెంట్‌గా గురాడి అప్పన్న, జనరల్ కార్యదర్శిగా సవర వెంకటేష్, కార్యదర్శులుగా అంబటి కృష్ణారావు, తెంబూరు లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా ఆరిక లక్ష్మీనారాయణ, సవర కురమయ్య.
- విద్యార్థి విభాగం: జనరల్ కార్యదర్శిగా పెద్దింటి ఆనంద్, కార్యదర్శులుగా వి.రవికుమార్, బి.నారాయణరావు, సహాయ కార్యదర్శులుగా ముక్కల మహీంద్ర, కేలం నర్సింహామూర్తి.
- వాణిజ్య విభాగం: జనరల్ కార్యదర్శిగా సింహాద్రి ఆటకేశవరావు, కార్యదర్శులుగా పొట్నూరు తరుణ్ కుమార్, సైలాడ రమేష్, సహాయ కార్యదర్శులుగా టంకాల హరీష్, బోగి నారాయణరావు .
- దివ్యాంగుల విభాగం: జనరల్ కార్యదర్శిగా తూలుగు ప్రవీణ్, కార్యదర్శులుగా సారిపల్లి హరి, వెలమల బాలరాజు, సహాయ కార్యదర్శులుగా పెద్దింటి కోదండరావు, పెనుమజ్జి ధనుంజయరావు.
- చేనేత విభాగం: ప్రెసిడెంట్‌గా మంచు చంద్రయ్య, జనరల్ కార్యదర్శిగా నల్ల కిశోర్, కార్యదర్శులుగా గుంపు వీరభద్రుడు, బుడిడ మల్లేశ్వరరావు, బట్ట సత్యన్నారాయణ, సహాయ కార్యదర్శులుగా అలక మోహనరావు, బాసిన సతీష్.
- యూత్ విభాగం: జనరల్ కార్యదర్శిగా రావాడ పాపారావు, కార్యదర్శులుగా మజ్జి వరదరాజు, మీల రామలింగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పొట్నూరు జగన్, పడాల కృష్ణారావు.
- వైఎస్సార్ టీయూసీ కమిటీ: జనరల్ కార్యదర్శిగా శిస్టు షణ్ముఖరావు, కార్యదర్శులుగా ఎం.వెంకటరమణ, వెలమల గణపతి, సహాయ కార్యదర్శులుగా అలికాన లక్ష్మణదాస్, అన్నెపు కైలాస్.

ఆమదాలవలస నియోజకవర్గం నుంచి..

ఆమదాలవలస రూరల్: జిల్లా బీసీ సెల్ : అధ్యక్షుడుగా మూడడ్ల రమణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా లబ్బ రాజశేఖర్, కార్యదర్శులుగా బెండి రమణ, తమ్మినేని వాసుదేవరావు, సహాయ కార్యదర్శులుగా రుంకాన అప్పలనాయుడు, అయ్యి శ్యామ్‌సుందర్‌రావు.

- జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం: ప్రధాన కార్యదర్శిగా సవళాపురపు అశోక్‌కుమార్, కార్యదర్శిగా గరికిన కృపావరం , గోల ప్రసాదరావు, మండ సుదర్శన్, సహాయ కార్యదర్శిగా గంట సంపత్‌కుమార్.
- జిల్లా మహిళా విభాగం: ఉపాధ్యక్షుడుగా ఎగు ఆరుద్ర, ప్రధాన కార్యదర్శిగా గుడ్ల శారద, కార్యదర్శులుగా కాశెపు శ్రీదేవి, బెండి పుష్పలత, సహాయ కార్యదర్శులుగా గొర్లె దుర్గాభవానీ, గొలివి మంజుల.
- మైనార్టీ విభాగం: ప్రధాన కార్యదర్శిగా అబుహు రహీమ్, కార్యదర్శులుగా ఎస్‌కే బోకరి, అబ్దుల్ జలీమ్, సహాయ కార్యదర్శులుగా సయ్యద్ సుభాన్, ఎస్‌కే హస్సీన్.
- పంచాయతీరాజ్: ఉపాధ్యక్షులుగా మొదలవలస పాపారావు, ప్రధాన కార్యదర్శిగా బెండి శారద, కార్యదర్శులుగా మొకర శంకర్, జడ్డు మహేష్, సహాయ కార్యదర్శులుగా సద్దారి గురువులనాయుడు, గొండెల అమ్మన్న.
- ప్రచార విభాగం: ఉపాధ్యక్షులుగా కొప్పల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోరాడ శ్యామలరావు, కార్యదర్శులుగా బలగ నాగరాజు, ముత్తా అరవింద్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా జడ్డు చిన్నంనాయుడు, అనకాపల్లి సత్తిబాబు.
- రైతు విభాగం: ప్రధాన కార్యదర్శిగా బొడ్డేపల్లి ప్రసాదరావు, కార్యదర్శులుగా దేవాది మహేష్, పాదిలాపు తిరుపతిరావు, సహాయ కార్యదర్శులుగా గురుగుబెల్లి చంద్రయ్య, కనపాక కృష.
- జిల్లా ఎస్సీ సెల్: ప్రధాన కార్యదర్శిగా సిరిపురపు శ్రీనివాసరావు, కార్యదర్శులుగా లింగాల చిరంజీవి, మదిర రంజిత్, సహాయ కార్యదర్శులుగా బండి రమణ, సిరిపల్లి ఎర్రయ్య.
- ఎస్టీ విభాగం: ప్రధాన కార్యదర్శిగా బడాన సురేష్‌దొర, కార్యదర్శులుగా గొర్లె సూర్యారావు, సవర శోభన్, సహాయ కార్యదర్శులుగా సవర చిన్నారావు, సవర మిన్నారావు.
- విద్యార్థి విభాగం: ప్రధాన కార్యదర్శిగా ఇప్పిలి శశికుమార్, కార్యదర్శులుగా కిల్లి హరీష్, మద్దిలి సంతోష్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా మామిడి కిరణ్, చింతాడ గణేష్.
- జిల్లా వాణిజ్య విభాగం: ప్రధాన కార్యదర్శిగా కటకం హరిప్రసాద్, కార్యదర్శులుగా బగాది భాస్కరరావు, బోగి నూకరాజు, సహాయ కార్యదర్శులుగా వాన నాగరాజు, గుడ్ల సాయి.
- దివ్యాంగుల విభాగం: ప్రధాన కార్యదర్శిగా రాయల సత్యన్నారాయణ, కార్యదర్శులుగా పల్ల మహేశ్వరరావు, కొట్ని వెంకటరమణ, సహాయ కార్యదర్శులుగా గురుగుబెల్లి వరహానర్సింహులు, జగ్గుపల్లి ధనుంజయ.
- జిల్లా వీవర్స్ వింగ్: ఉపాధ్యక్షులుగా బల్ల అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర మల్లేశ్వరరావు, కార్యదర్శిగా మాడుగుల శంకరరావు, సహాయ కార్యదర్శులుగా వాడగ విఘ్నేశ్వరరావు, ఆనెం అమ్మారావు.
- యువజన విభాగం: ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట వెంకటేష్,కార్యదర్శులుగా జలుమూరు మణికంఠ, కంఠ గో వింగ్, సహాయ కార్యదర్శులుగా పోతిన రామ్మోహన్, పెద్ది రాజేష్.